రైతులు పంటల నమోదు చేసుకోవాలి : ఏఓ

నవతెలంగాణ- వెల్దండ

రైతులు ఖరీఫ్ సీజన్లో వారి వారి వ్యవసాయ పొలాలలో వారు సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు చెప్పి నమోదు చేసుకోవాలని పెద్దాపూర్ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్ సూచించారు. వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ రైతులు సాగుచేసిన పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించారు. పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలో గల రైతులు పంటల నమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. రైతుల పట్టా పాస్ బుక్ లోని సర్వే నంబర్ల వారిగా సర్వే నిర్వహించడం జరుగుతుందనీ ప్రతి రైతు సర్వేకు సహకరించాలని కోరారు. ఇందులో ప్రతి రైతు ఆయా సర్వే నంబర్ లో గల సాగు చేస్తున్న పంటలను తప్పక నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

సీఎం పర్యటనకు బందోబస్తు : ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ జానకి తెలిపారు.మంగళవారం ఉదయం అన్నపూర్ణ గార్డెన్లు బ్రీఫింగ్ మీటింగ్ నిర్వహించారు. ఎస్పీ మాటాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఏఎస్ఎన్ గార్డెన్ వరకు పోలీసుల నిఘా గట్టిగా ఉండా లని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, నర్సింలు, శ్రీనివాసు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ కుల వివక్షత : కేవీపీఎస్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

ఈ రాష్ట్రంలో ఇంకా ఎన్నాళ్ళు ఈ కుల వివక్షతకు దళితులు బడుగు బలహీన వర్గాల వాళ్ళు బలికావాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు,ఎం.కురుమయ్య ప్రశ్నించారు.మంగళవారం బస్టాండ్ చౌరస్తాలు వివక్షకు వ్యతిరేకంగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాసులు మృతికి కారకులైన సీఐ సిబ్బందిని, అదేవిధంగా మహబూబ్ నగర్ పట్టణంలో మోతి నగర్ లో ఆంజనేయస్వామి గుడిలోకి దళిత వెంకట్ రాములు రానీయకుండా అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సీఐ జితేందర్ రెడ్డి వేధింపుల వల్లనే ఎస్సై శ్రీనివాసులు ఆత్మహత్య చేసుకున్నాడని, పోలీసులకు సంబంధంలేని సివిల్ కేసులో ఎస్సై ఇన్వాల్వ్ కావాలని సీఐ బలవంతం పెట్టడం వల్లనే ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. చట్టాలు అమలు చేయాల్సిన ఎస్ఐకే కుల వివక్షత తప్పడం లేదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు సీఐ జితేందర్ రెడ్డి ఇతర సిబ్బందిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. మృతుడు శ్రీనివాసులు భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, 50 లక్షల పరిహార ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పురాతన కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా మహబూబ్నగర్ పట్టణంలోని మోతి నగర్ లో దళిత వెంకట్ రాములు ఆంజనేయులు గుడిలోకి పోతుంటే దళితులు గుడిలోకి పోవద్దని అడ్డుకున్న బోయే శివ, శశికుమార్, మూర్తిలపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ నడి బొడ్డులో కుల వివక్షత విధంగా కొనసాగుతుంటే, చట్టాలు ఎక్కడ అమలవుతున్నాయన్నారు. కుల వ్యవస్థ అంటరానితనంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మహబూబ్ నగర్‌టౌన్ ఉపాధ్యక్షులువేణు,జిల్లా నాయకులుమహేందర్, నాయకులు భరత్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల శిక్షణ..
100 ఉద్యోగుల ఆఫర్ లెటర్స్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ పేజీ కళాశాలల్లో టీఎస్ కేసి సౌజన్యంతో సైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులు శిక్షణ ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆఫర్ లెటర్స్,సర్టిఫికెట్స్ ఇచ్చారు.కంపెనీలు ఎం పవర్ సర్వీసెస్ నుండి 30 మంది విద్యార్థులు, ఫ్యూచర్ ప్రాపర్టీ ప్రైవేట్ లిమిటెడ్ నుండి 25 మంది విద్యార్థులు, ఆదాన్ కంపెనీ నుండి 25 మంది విద్యార్థులు, కార్ ఫోన్ కంపెనీ నుండి 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు, వందమందికి ఆఫర్ లెటర్స్, సర్టిఫికెట్స్ ఇచ్చినట్టు వారు తెలిపారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు100 రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ముగిసింది. ఈ సందర్భంగా వారు వివిధ కంపెనీలలో 100 ఉద్యోగ అవకాశాలు పొందడం అనేది ఒక గొప్ప అవకాశం అని డిగ్రీ చదువుతూనే డిగ్రీ పూర్తి అయ్యే లోపు 100 మందికి ఉద్యోగాలు కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం అని వారు పేర్కొన్నారు. ఈ కళాశాలలో నిరంతరము నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను టిఎస్ కేసి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ ఆర్ లావణ్య, మరియు సురయ్యా జబీన్, టిఎస్ కే సి కోఆర్డినేటర్ కలమ్మ మరియు మెంటర్ పి స్వరూప, సైంట్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ జి వికాస్ పాల్గొన్నారు..

ఆరోపణలు మాని.. ఇచ్చిన హామీలు అమలు చేయండి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలోమహబూబ్ నగర్ మండల పరిధిలోని అప్పాయపల్లి లో ఇటీవల పదవి కాలం పూర్తి చేసుకున్న మహబూబ్ నగర్ మండల పరిషత్ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని అన్నారు. ఈ ప్రభుత్వ పనితీరును ప్రజలు ప్రభుత్వ తీరును గమనిస్తున్నారని,. తగిన సమయంలో సమాధానం చెప్తారని తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో తప్పుడు వాగ్దానాలు చేసి గెలిచారు తప్ప ప్రజల మనసును గెలిచి గెలువ లేదన్నారు.మేము అమలు చేసిన పథకాలను ఆగకుండా అమలు చేస్తే ప్రజలు అప్పుడైనా సంతోషిస్తారని తెలిపారు సమావేశంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధాశ్రీ, పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేందర్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మా రెడ్డి, అల్లాఉద్దీన్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ఐసీఐసీఐ లక్ష్యం

- ఐసీఐసీఐ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రకాష్

నవతెలంగాణ - హన్వాడ



గ్రామాలలో నిరుపేదల సంక్షేమమే ఐసిఐసిఐ ఫౌండేషన్ లక్ష్మని ఫౌండేషన్ డెవలప్మెంట్ అధికారి ప్రకాష్ తెలిపారు మంగళవారం మండల పరిధి లోని ఇబ్రహీం బాద్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా లలో రైతులకు అవసరమయ్యే ఫామ్ ఫండ్ బోర్వెల్ రీఛార్జ్ వ్యవసాయ పనిముట్లు ఇతర సదుపాయాలు సబ్సిడీపై అందజేస్తామన్నారు. రైతులు తమ సొంత కాంట్రిబ్యూషన్ తో చెల్లించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు పంటలకు అవసరమయ్యే వేప పిండి వేప నూనె అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీఐసి ఫౌండేషన్ క్లస్టర్ ఇంచార్జ్ కిష్టయ్య రైతులు అంజిరెడ్డి కృష్ణారెడ్డి శ్రీనివాసులు పెంటయ్య ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పాలమూరు ప్రాజెక్టు పనులను

పరిగెత్తించండి



- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- ప్రాజెక్టుల నిర్వహణకు ఖర్చులపై రిపోర్టు తయారు చేయండి
- కలెక్టరేట్‌లో వనమహోత్సవంలో మొక్కలు నాటిన ముఖ్యమంత్రి
- మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం
- జిల్లా మహిళా సమాఖ్య 3680
- మహిళా సంఘాలకు 334 కోట్ల రెండు లక్షల రూపాయలు చెక్కు పంపిణీ
- రూ.396.06 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జిల్లాలో అసంపూర్ణంగా మిగిలి ఉన్న ప్రాజెక్టు పనులను పరుగెత్తించాలని, అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ పర్యటనకు విచ్చేసిన రాష్ట్రముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ,రాష్ట్ర సాగు నీటి,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లకు మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద, రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నా రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్పీడి. జానకి, ఎమ్మెల్యే సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కుచుకుళ్ళ రాజేష్, అచ్చంపేట వంశీ కృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, నారాయణ్ పేట పర్ణిక రెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజేయుడు లు ఘన స్వాగతం పలికారు. కలెక్టరేట్ (ఐడి. ఒసి)ప్రాంగణంలోజిల్లా ఇన్‌చార్జిమంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మొక్కను నాటారు. ముఖ్య మంత్రి చేతుల మీదుగా మహాగని మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి కలెక్టరేట్ లో పార్టీ నాయకులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం 15 లక్షల వ్యయంతో ఐడీఓసీ లో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభోత్సవం చేశారు.హన్వాడ మండలం విజయలక్ష్మి మహిళా సంఘం ద్వారా ఈ క్యాంటీన్‌ను ఏర్పాటు చేయగా ముఖ్యమంత్రి అక్కడే భోజనం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని 3680 మహిళా సంఘాల గ్రూపులకు రూ. 334.02 కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అంద జేశారు. పలుఅభివద్ధి పనులకు శంకుస్థాపనలను చేశారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో దాదాపు 396.06 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.పాలమూరు యూని వర్సిటీలో రూ.42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభి ంచారు.13 కోట్ల 44 లక్షల రూ.ల పనులు శంకుస్థాపన చేశారు. ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారుగండీడ్ లో రూ.6.20 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో ఎస్టీపీ, అకాడమిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సీసీ రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు. మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్టీపీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా మంత్రులు,కలెక్టర్‌లు,అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు, వైద్య,ఆరోగ్యం, విద్యారంగం పైసమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా ఇంచార్జీ మంత్రి,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర అబ్కారీ సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు.జిల్లెల చిన్నారెడ్డి, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.











హాస్టల్‌లో వసతులు కరువు

- ఎస్సీ బాలుర వసతి గృహమా..?
- ఎమ్మెల్యే సారు మీరైనా స్పందించరూ..
- పాత భవనం తొలగించాలి
- మరుగుదొడ్లు లేక ఇక్కట్లు
- అసంపూర్తిగా డైనింగ్ హాల్
- కనీస వసతులు కల్పించండి
- అధికారులకు తెలుపుతున్నాం: హెచ్ డబ్ల్యు ఓ





నవతెలంగాణ - బల్మూరు

మండల కేంద్రం బల్మూరులోని తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఎస్సీ బాలుర వసతి గృహము లో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల నుండి వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు కోరుతున్నారు. వసతులు లేనిదే వసతి గృహమా.. అన్న తీరుగా ఉందని అన్ని సమస్యలే ఉన్నాయంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సారు మీరైనా మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సి వంశీకృష్ణను ఈ సందర్భంగా కోరుతున్నారు. గత ఐదారేండ్లుగా హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

వసతి గృహం ముందు ఉన్న పాత భవనాన్ని తొలగించినట్లయితే ఎంతో సౌకర్యంగాఉంటుందని విద్యార్థులకు క్రీడా ప్రాంగణం చేయవచ్చని కోరుతున్నారు. గతంలో నిర్మించిన పాత భవనం శిథిలావస్థకు చేరుకుని పడిపోవడానికి సిద్ధంగా ఉందని కావున పాత భవనాన్ని డిస్మటల్ చేసి ఉపయోగం లోకి తేవాలని విద్యార్థులు కోరుతున్నారు. పాత భవనంలో చెట్లు ఏపుగా పెరిగి చిత్తాడవిని తలపిస్తున్నాయని రాత్రులందు బయటకి పాములు తేళ్లు వంటివి వస్తున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి పాత హాస్టల్ భవనాన్ని తొలగించాలని కోరుతున్నారు. వసతి గృహంలో మరుగుదొడ్లు స్నానపు గదులు నామమాత్రంగా ఉన్నాయని, ఏవి ఉపయోగంలో లేవని విద్యార్థులు వాపోయారు. నీటి సౌకర్యం లేక తలుపులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. వసతి గృహంలో మరుగుదొడ్లు బాగు చేయించాలని ఎన్నో సందర్భాలలో హాస్టల్ కు వచ్చిన అధికారులకు నాయకులకు సైతం తెలిపామని, అయినా పట్టించుకోవడంలేదని విద్యార్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ ఆవరణలో ఉన్న డైనింగ్ హాలు నిర్మాణం అసంపూర్తిగా నిర్మించి వదిలేసారని సంబంధిత కాంట్రాక్టర్లు అధికారులు స్పందించి డైనింగ్ హాలును పూర్తి చేయాలని, ఉపయోగంలో విద్యావాలని విద్యార్థులు కోరుతున్నారు. అసంపూర్తిగా వదిలేయడంతో రాత్రులందు పందులు కుక్కలు చేరి పారిశుధ్య లోపం కలిగిస్తున్నాయని తెలిపారు. డైనింగ్ హాల్ కు ముందున్న అసంపూర్తిగా వదిలేసిన వంటగది నిర్మాణం కూడా తొలగించాలని పాత భవనం వంట గది తొలగించినట్లయితే హాస్టల్లో విశాల వాతావరణం కనిపిస్తుందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. వసతి గృహంలో కనీస వసతులైన త్రాగునీరు గదులలో విద్యుత్తు సౌకర్యము ఫ్యాన్లు బాగు చేయించాలని, కొత్తగా విద్యార్థులకు పెట్టెలు బెడ్ షీట్స్ ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు. హాస్టల్లో ఉన్న సిసి కెమెరాలు కూడా సరిగ్గా పని చేయడం లేదని సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్లో కనీస వసతులను కల్పించాలన్నారు

'అదేందోగానీ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు.. నిర్వహించుకున్నంత ఘనంగా.. అందులో కొంతైనా ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణలో చూపరు. భవన నిర్మాణాలకు కోట్ల నిధులు కేటాయించి కొత్తవి నిర్మిస్తారు. అందులో కనీస వసతులు ఉండాలని సూడరెందుకో..కాంట్రాక్టర్లు నాయకులు అధికారులు మిలాఖత్ అయిపోతారేమో?.. అందుకే కాబోలు పథకం ఉద్దేశాన్ని నీరుగార్చుతారు.! ప్రభుత్వాలు మారితే పేర్లను కూడా మార్చి మరో కొత్త పథకం అంటూ భవనాలు నిర్మాణాలు చేపడతారు. ఇదేంది ఇది ఎంతవరకు సమంజసం.. ప్రభుత్వమేదైనా పథకాలను సక్రమంగా కొనసాగించాలిగా..?పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలి.హాస్టల్, వసతి గృహాలకు వచ్చేవారు పేదరికమో, ఇంటివద్ద పరిస్థితుల కారణంగానో విద్యార్థులు చదువుకునేందుకు వచ్చేది. అలాంటి వారేగా..కనీస వసతులు లేక విద్యార్థులు చదువుకు దూరమ వ్వడం, చదువులో వెనక పడడం, బడి మానడం జరిగితేనో..? నైతికంగా అధికారులు నాయకులు ప్రభుత్వానిదీ కాదా.. వారే బాధ్యులు కాదా అని ప్రశ్నిస్తున్నారు.' మండల కేంద్రం బల్మూరు ఎస్సీ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల మనోగతం.

హాస్టల్లో సమస్యల పట్ల అధికారులకు తెలియజేస్తున్నాం

తెలిపారు. గతంలో కూడా రెండుసార్లు సంబంధిత జిల్లా స్థాయి అధికారులకు తెలియజేశాం. పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారని పనులు చేపట్టవచ్చని అన్నారు. విద్యార్థులకు అసౌకర్యంగా ఉన్న పాత భవనాలను తొలగించాలని, వంటగదిని తొలగించాలని విద్యార్థులు ఆడుకునేందుకు క్రీడా మైదానం ఏర్పాట్లు చేయాలని కోరారు. మరుగుదొడ్ల తాగునీరు సౌకర్యం కల్పించాలని, విద్యుత్తు ఫ్యాన్లు బాగు చేయించాలని కోరాం .
పాండు, హెచ్ డబ్ల్యూఓ







నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | జూలై 10, 2024 | www.navatelangana.com

పక్కగా పంటల వివరాల నమోదు చేయాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నవతెలంగాణ - అమరచింత

వర్షాకాలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను పక్కాగా నమోదు చేయాలని వ్యవసాయ సహాయ సంచాల కులు దామోదర్ వ్యవసాయ విస్తరణాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అమరచింత మండలంలోని మిట్ట నంది మల్లలో రైతులు సాగు చేసిన పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏఏ పంటలను సాగు చేశారనేది పరిశీలించి వాటి వివరాలను నమోదును చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి జి. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితుడికి అందజేత

నవతెలంగాణ- ఆత్మకూరు



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి అందజేసిన ట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన వినోద్ శ్రీనివాసులు గత సంవత్సరం ఆగస్టు 10వ తేదీన స్వగ్రామం నుంచి ఆత్మకూరుకు మోటార్ సైకిల్‌పై వస్తుండగా మొబైల్ ఫోన్‌ని పోగొట్టుకున్నాడు. దీంతో వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేయగా పోలీసులు సీఈఐ ఆర్ ద్వారా ట్రేస్ చేసి ఆత్మకూరులో స్వాధీనం చేసుకొని మంగళవారం బాధితుడికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

డయల్ 100కి తక్షణమే స్పందించాలి

- సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ఎస్పీ రక్షిత కె మూర్తి
- మదనాపురం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ రక్షిత కె మూర్తి

నవతెలంగాణ -మదనాపురం

ప్రజల నుంచి డయల్ 100కు వచ్చే కాల్స్‌కి తక్షణమే స్పందించి ఘటనా స్థలానికి వెంటనే చేరుకోవాలని ఎస్పీ రక్షిత కె మూర్తి పోలీసు సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె మదనాపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో సిబ్బంది వివరాలు ఎవరెవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారని ఎస్ఐ శేఖరరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. సిసిటిఎన్ఎస్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామ కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఆదేశించారు. అలాగే నిరంతరం గస్తీ తిరుగుతూ దొంగతన్నాలు జరగకుండా చూడాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిబ్బంది, అధికారులంతా విధులు సక్రమంగా నిర్వహిస్తేనే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలోఎస్ఐ శేఖరరెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షల దోపిడీపై విచారణ చేపట్టాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్



ధర్నా నిర్వహిస్తున్న భవన కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ -మదనాపురం

భవన నిర్మాణ, ఇతర కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టెండర్ లేకుండా కాంట్రాక్టర్లకు ఇవ్వడంతో వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వాటిపై విచారణ జరిపించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు నిధుల దోపిడీని నిరసిస్తూ మంగళవారం కొత్తకోట తహసీల్దార్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పెండింగ్ క్లెయిమ్స్ నిధులను విడుదల చేయాలని, కేంద్ర కార్మిక చట్టాల ప్రకారంగా భవన నిర్మాణ కార్మికులకు గృహవసతి నిధులు విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిళ్లను కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య,అంబా భవాని తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు గొల్ల వెంకటయ్య, కార్యదర్శి కురుమూర్తి, నాయకులు అస్కాన్, శ్రీనివాసులు, ఆశన్న, జనార్ధన్, భాస్కర్ ,రమేష్, రాములు, శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధిపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం శ్రీనిధి నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని వివిధ మహిళా సంఘాల శ్రీనిధి చెల్లింపు వివరాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో శ్రీనిధి జనరల్ మేనేజర్ , మున్సిపల్ కమిష నర్ నాగరాజు, ఆర్పీలు, టీఎంసీలు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ట్రైనర్ సర్టిఫికెట్ అందుకున్న ఉపాధ్యాయుడు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో పెద్దమందడి ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పి.సాయి చందర్‌రెడ్డి మాస్టర్ ట్రైనర్ సర్టిఫికెట్ అందుకున్నాడు. టెక్ మహేంద్ర, సైన్స్ అకాడమీ సంయుక్తంగా హైదరాబాద్‌లో సాలార్జంగ్ మ్యూజియంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ అహమ్మద్ సాయిచందర్‌రెడ్డికి సర్టిఫికెట్ అందజేశారు. సైన్స్ ఎడ్యుకేషన్ బోధనలో కొత్త పద్ధతులు, కమ్యూనికేషన్ స్కిల్స్, విద్యార్థి సమగ్ర మూల్యాంకనం, విద్యార్థి కేంద్రీకృత విద్యలో మెలకువల గురించి సాయిచంద్‌రెడ్డి వివరించినట్లు ప్రాజెక్టు హెడ్ స్రవంతి తెలిపారు. ఈ శిక్షణలో మొత్తం రాష్ట్ర స్థాయిలో పదిమంది ఫిజికల్ సైన్స్, 18 మంది జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయిచంద ర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జిల్లా సమన్వయకర్తలు మహానంది ,యుగంధర్, సుబ్బలక్ష్మి డిసిఈబి కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్, ప్రభుత్వ పరీక్షల విభాగం అధిపతి కే గణేష్ కుమార్ , జిల్లా సైన్అస్ ధికారి ఎం శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించారు.

ఉపాధ్యాయుల కోసం.. తల్లిదండ్రుల ఆందోళన

- ఉన్నత పాఠశాలలో ఇద్దరే ఉపాధ్యాయులు
- సబ్జెక్టు టీచర్లు లేక నష్టపోతున్న విద్యార్థులు
- గ్రామస్తులతో కలిసి తల్లిదండ్రుల రాస్తారోకో



చిన్నంబావి మండల కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు

నవతెలంగాణ - వీపనగండ్ల

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలంటూ వీపనగండ్ల ఉమ్మడి మండలంలోని అయ్యవారి పల్లి గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ఆందోళనకు దిగారు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులే ఉండడంతో తమపిల్లల చదువులకు ఆటంకంగా మారిందంటూ గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి చిన్నంబావి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో మొత్తం 69 మంది విద్యార్థులు ఉండగా ప్రధానోపాధ్యయుడు, పీఈటీలే పాఠాలు బోధిస్తున్నారన్నారు. 6వ తరగతిలో 12 మంది, 7వ తరగతిలో ఏడుగురు, 8వ తరగతిలో 14 మంది, 9వ తరగతిలో 17, పదోతరగతి లో 19 మంది విద్యార్థులు ఉండగా వారికి అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత సంవత్సరం కూడా పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో గ్రామస్తులు సహకారంతో విద్యా వలంటీర్లను నియమించుకొని పాఠాలు చెప్పించామన్నారు. ఈ సంవత్సరం కూడా పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకపోవడంతో తమ పిల్లల చదువులు ఎలా కొనసాగుతాయని వారు ప్రశ్నించారు. కనీసం ఏడుగురు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఉంటే తమ పిల్లల భవితవ్యం ఏంటని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఖాళీగా పాఠశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ కార్యాలయ సిబ్బంది గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలి

అయ్యవారిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఖాళీగా ఉన్న ఉపా ధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠ శాలలో అధికంగా వ్యవసాయ కూలీలు, నిరుపేద విద్యార్థు లు మాత్రమే చదువుతారని. ఉపాధ్యాయులు లేకుంటే వారి చదువులెలా సాగుతాయి. కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, కల్పించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. లేకుంటే విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలిసి ఆందోళనలు చేస్తాం.

-మేకల ఆంజనేయులు, వ్య.కా.స.జిల్లా కార్యదర్శి

థర్డ్ పార్టీ కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేయాలి

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మున్సిపల్ కార్మికులకు వ్యతిరేకంగా వచ్చిన జీవో నెంబర్ 1037 థర్డ్ పార్టీ కాంట్రాక్టు పద్ధతి ని రద్దు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఎం.చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ వాటర్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం దేశ వ్యాప్తంగా ఆల్ ఇండియా డిమాండ్స్‌డే నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని మండలాలలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రావణపల్లి బొగ్గు బావుల వేలం ఆపాలని మున్సిపల్ కార్మికులకు వ్యతిరేకంగా వచ్చిన జీవో నెంబర్ 1037 థర్డ్ పార్టీ కాంట్రాక్టు పద్ధతి రద్దు చేసి జీవో నెంబర్ 60, 63 అమలు చేయాలని, కేటగిరీల వారీగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశా కార్యకర్తలు ,మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకేపీ, వివోఏ, ఇతర స్కీమ్ వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించాలన్నారు. అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్ని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలని రక్షించాలని, హమాలీలకు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు కార్డులు ప్రభుత్వమే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ వాటర్ వర్కర్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శాంతయ్య, కోశాధికారిగా సురేందర్, ఉపాధ్యక్షులుగా రాముడు, గణేష్, మూర్తి ,సహాయ కార్యదర్శిగా ఎస్.కృష్ణయ్య, గోవిందు ఎం చంద్రయ్య, కమిటీ సభ్యులుగా ఎం.మహేష్, ఆర్ బాలకృష్ణ, విజయ్, వై.కృష్ణ, కే.మహేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, మున్సిపల్ వాటర్ వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ డీఈ మృతిపై మాజీ మంత్రి సంతాపం

నవతెలంగాణ- వనపర్తి

ఆర్‌అండ్‌బీ డిప్యూటీ డీఈ దానయ్య మృతిపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌కు చెందిన దానయ్య వనపర్తి నియోజకవర్గంలో మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. పిన్న వయస్సులో ఆయన మృతి చెందడం భాదకరమని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రూప్‌వన్ మెయిన్స్ ఉచిత కోచింగ్ ఇసోందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.పద్మావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుంచి కోచింగ్ ఉంటుందని ఆసక్తిగల ముస్లింలు, క్రైస్తవ ,సిక్కు, బౌద్ధు, జైనులు, పారసీ అభ్యర్థులు ఈనెల 19 సాయంత్రం 5 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మరింత సమాచారం కొరకు 040 -23236112 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కేంద్ర ప్రభుత్వం మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందజేయనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల , సంక్షేమ శాఖ జిల్లా అధికారి జి.లక్ష్మీబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 -25 సంవత్సరానికి గాను బాల బాలికలు వివిధ రంగాల్లో ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కలలు , సంస్కృతి ,సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన 18 ఏళ్ల లోపు బాలల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఔత్సాహికులు ఈనెల 31 తేదీలోగా ఆన్‌లైన్‌లో http,//awards.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా బాలేశ్వర్‌గుప్తా

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కౌకుంట్ల బాలేశ్వర్ గుప్తా ఎన్నికయ్యారు. సోమవారం రాత్రి స్థానిక కన్యకాపారమేశ్వరి ఆలయంలో జరిగిన సర్వసభ్యసమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా బాలేశ్వర్‌గుప్త మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడుతానన్నారు. బాలేశ్వర్‌గుప్త ఎన్నికపై ఆర్యవైశ్య సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ



పాఠశాలను పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-అమరచింత

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే. రాఘవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అమరచింత మున్సి పాలిటీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ బాలిక పాఠశాలలోని ఆవరణలో పెకప్పు పెచ్చులు ఊడిపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదఅన్నార. గత సంవత్సరం ఆవరణలోని పై పెచ్చులు ఊడిపడి ఓ విద్యార్థికి గాయాలైనా సంబంధిత అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. పాఠశాలలోని ఆవరణ పిచ్చి మొక్కలతో నిండుకుపోవడంతో అందులో విష పురుగులు సంచరిస్తున్నాయని దీంతో విద్యార్థినులు భయభ్రాంతులకు గురైతున్నారన్నారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు సక్రమంగా లేవని దీంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే సంబంధిత అధికా రులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నిం టిని పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆం దోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్, జిల్లా నాయకులు రమేష్, మండల నాయకులు శివ, రాము, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23న పోచమ్మ బోనాలు



నవతెలంగాణ-అమరచింత

అమరచింత మునిసిపాలిటీలోని శ్రీకృష్ణనగర్‌లో వెలసిన పోచమ్మదేవి ఆలయంలో ఈనెల 23న బోనాలోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, తాటికొండ రమేష్‌లు తెలిపారు. మంగళవారం అమరచింతలోని పోచమ్మదేవి ఆలయ ఆవరణలో పోచమ్మ దేవి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా పట్టణంలో పోచమ్మ దేవి బోనాల ఉత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లుతెలిపారు. ఈ ఏడాదికూడా బోనాల ఉత్సవంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు జింక రవి, కృష్ణయ్య, చిన్న బుచ్చన్న, మధుగాని శివన్న, బాయికాడి రాజు, కంకలి రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులను ఆపాలి : ఆర్‌ఎంపీ, పీఎంపీ సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకుడు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రథమ చికిత్స కేంద్రాలపై టీఎస్ ఎన్ఎంసి మెడికల్ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎంపీ గార్డెన్‌లో నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్ఎంపి, పీఎంపీలను ప్రభుత్వం వెంటనే గుర్తించి 2015 జూన్ 29న ఇచ్చిన టువంటి జీవో నెంబర్ 428 ప్రకారం వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు . అనాది కాలం నుంచి గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలందిస్తున్నా మన్నారు. హద్దులుమీరి వైద్యం చేయడంలేదని గత ప్రభుత్వం శిక్షణ ఇచ్చిందని గుర్తు చేశారు. టీఎస్ ఎన్ఎంసి మెడికల్ అధి,కారులు 2015 నుంచి తమను వేధింపులకు గురి చే స్తున్నారని వారి దాడులను ఆపాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తమని గుర్తించి వెంటనే 2015లో ఇచ్చిన జీవో ప్రకారంగా సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.బాలరాజు, రాష్ట్ర కోశాధికారి ఎంఎ.గఫార్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాయకలు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ బకాయిలు చెల్లిచాలి: నాయీబ్రాహ్మణ సేవా సంఘం

నవతెలంగాణ- పెబ్బేరు



కరెంటు బిల్లులు చూపుతున్న నాయీ బ్రాహ్మణులు

గత ప్రభుత్వం క్షౌరశాలలకు అందించిన ఉచిత విద్యుత్ బకాయిలను విడుదల చేయాలని పెబ్బేరు మండల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2021 సంవత్సరంలో క్షౌరశాలలకు, ధోబీ, ఇస్త్రీ షాపులకు, 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి గత ఏడు నెలల కాలంగా బీసీ కార్పొరేషన్ నుండి విడుదల కావలసిన విద్యుత్ బకాయిలను ఎలక్ట్రిసిటీ వారికి ఇవ్వడం లేదన్నారు. దీనివల్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు ఆటంకం ఏర్పడుతున్నది అన్నారు. ప్రభుత్వం స్పందించి క్షవరశాలలకు కేటాయించిన 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పడిన సబ్సిడీ బకాయిలను వెంటనే చెల్లించి ఈ పథకానికి ఆటంకాలు లేకుండా క్షవరశాలలు వున్న అందరికీ అమలు చేసి నాయి బ్రాహ్మణులను ఆదుకో వాలని కోరారు. పెబ్బేరులో ఉన్న కొన్ని హెయిర్ కటింగ్ షాపులకు మీటర్లలో ఉన్న సాంకేతిక లోపాలను చూయించి వేలకు వేల బిల్లులు వేసి బిల్లులు కట్టాలని కరెంటు అధికారులు మాపై ఒత్తిడి చేస్తు న్నారని, కరెంటు అధికారులు స్పందించి కరెంటు మీటర్ల సాంకేతిక లో పాలను సవరించి 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ యధావిధిగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ పభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి మా సంఘం నాయకులు విజ్ఞప్తి చేయగా పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తామని అన్నారన్నారు. కానీ అమలులో చాలా లోపాలు జరుగుతున్నాయి. హెయిర్ కటింగ్ షాపులకు ఉచిత విద్యుత్ పథకం యధావిధిగా కొనసాగించి మమ్ములను ఆదుకోగలరని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పెబ్బేరు మండల నాయకులు బాలకృష్ణ, శ్రీనువాసులు, సత్యం, శంకర్, ఎల్లస్వామీ, గోపాలకృష్ణ, బాల్ రాజు, సురేష్, శాంతి, తిరుపతి, వరదరాజు, మంజు, శేఖర్, పరుశంరాముడు, రాజేష్, రమేష్, బాస్కర్, భీమపల్లి, రాకేష్, మోహన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

భర్త కనిపించడం లేదంటూ భార్య ఫిర్యాదు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కాశపాగ లక్ష్మి తన భర్త బుచ్చన్న (40) కనబడడంలేదని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై వివరాల మేరకు రేచింతల గ్రామానికి చెందిన కేశపాగలక్ష్మికి ఆరేపల్లి గ్రామానికి చెందిన బుచ్చన్నతో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. బుచ్చన్న గత కొన్ని సంవత్సరాలుగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు. దీనికి తోడు మతిస్థిమితం కూడా సరిగా లేక అప్పుడప్పుడు ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లి తిరిగి వచ్చేవాడు. గత సంవత్సరం ఇంటి నుండి ఇంట్లో ఎవరికి చెప్పకుండా పోయాడాని ఎక్కడ వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో సోమవారం పోలీసులను ఆశ్రయించారు. బుచ్చన్న భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు పేర్కొన్నట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | జూలై 10, 2024 | www.navatelangana.com

న్యాయవాది అరెస్టుకు నిరసనగా విధులు బహిష్కరణ



నవతెలంగాణ-కల్వకుర్తి

భద్రాచలం బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాది కృష్ణ ప్రసాద్ అక్రమ అరెస్టుకు నిరసన గా కల్వకుర్తి పట్టణంలో బార్ అసోసియేషన్ నాయకులు మంగళవారం విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ న్యాయవాది కృష్ణ ప్రసాద్‌పై పోలీసులు అక్రమ కేసు బనాయించి చేతులకు బేడీలు వేసి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయవాదులది కీలక పాత్ర అన్నారు. కృష్ణ ప్రసాద్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దోపిడీదారులను అరెస్టు చేసినట్లుగా న్యాయవాదిని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రాజు, న్యాయవాదులు వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ, అమరేందర్, నరేందర్ రెడ్డి, వెంకటేష్, మల్లేష్, జయంత్ కుమార్, నాగరాజు, రాంగోపాల్, శివకుమార్ పాల్గొన్నారు.

చేతిపంపు మరమ్మత్తు

- ఆనందంలో గ్రామస్తులు

స్పందన





నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఆదివారం నవ తెలంగాణ దినపత్రికలో పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని మారేడు మాన్ దీన్నే గ్రామంలో నిరూపయగంగా చేతి పంపు బోరు అనే వార్త ప్రచురితము అయింది. ఈ వార్తపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్ర శేఖర్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీధర్ రావులకు ఫోనులు చేయగా వెంటనే స్పందించి మంగళవారం గ్రామంలోని నిరూపయోగంగా ఉన్న చేతి పంపును మెకానికులు పిలిపించి దగ్గర ఉండి బాగు చేయించారు. బాగు చేయించిన చేతిపంపు నుంచి నీళ్లు వచ్చాయి. ఈ నీరును గ్రామ ప్రజలు వాడుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. శ్రద్ధతో చేతిపంపును బాగు చేయించాలని ఆదేశించి న సంబంధిత అధికారులకు, చేయించిన గ్రామ పంచాయతీ సెక్రటరీ చంద్ర శేఖర్, ఉప సర్పంచ్ శ్రీధర్ రావులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి : ఎమ్మెల్యే

- నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా



నవతెలంగాణ-కందనూలు

ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే రోజులలో కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేయడంతో పాటు ప్రభుత్వ కళాశాలలో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాలకు చేరుకొని రాజకీయ, ఉద్యోగ రంగాలలో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యను కొనసాగించాలన్నారు. పాఠశాల కళాశాల విద్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని ప్రత్యేకంగా సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేసి రాబోయే బడ్జెట్ సమావేశాలలో నిధులను మంజూరు చేస్తారన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అనసూయ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, సీనియర్ ఆధ్యాపకులు బగవేణి నరసింహులు, కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, రాజు, నిజాం ఆధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల మండల సమితి ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-తెలకపల్లి

మండల దివ్యాంగుల సమితిని నాగర్‌కర్నూల్ జిల్లా దివ్యాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా దివ్యాంగుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం తెలిపారు. మండల దివ్యాంగుల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా గంటా తిరుపతిరెడ్డితో పాటు మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముల్గర పరశురాములు, కోశాధికారి వడ్డేమాన్ రాజు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు జి.డబ్బా గోవిందు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మొక్కలు నాటి సంరక్షించాలని మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు జి.డబ్బా గోవిందు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటు వంటి వన మహోత్సవంలో భాగంగా మంగళవారం మండలం మంచాలకట్ట గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిధిలో మొక్కలునాటారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్విని, ఆశ వర్కర్లు నిర్మల, సువర్ణ, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బాల కార్మికుడిని బడిలో చేర్పించిన అధికారులు



నవతెలంగాణ-అచ్చంపేట

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పిస్తున్నారు. అందులో భాగంగా పెద్దకొత్తపల్లి మండలంలోని కొత్త యాపట్ల గ్రామానికి చెందిన నిమ్మల లింగస్వామి అనే బాలుడు స్థానికంగా గొర్ల కాపరిగా పనిచేస్తున్నాడు. మంగళవారం బాల కార్మికుని అచ్చంపేట పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ చెంచు పెంటలలో ఏజెన్సీ గ్రామాలలో బాల కార్మికుల గుర్తించి ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని సిబ్బందికి సూచించారు. బాలునికి రెండు జతల బట్టలు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు ఇచ్చారు. శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. ఏటీడీఓ యాదమ్మ, పాఠశాల హెడ్మాస్టర్ మల్లేష్ ఉన్నారు.

పలకలు, పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలంలోని తాడూరు గ్రామంలో మంగళవారం భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వేదికగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల ఎస్సై లెనిన్ పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఎస్సైని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఇంచార్జ్ శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ సింగ్, ప్రహ్లాద్, రాంచరణ్, శివ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'రజకులు, నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలి'



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గత ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు, రజక వృత్తులలో వారికి 250 యూనిట్లకు వరకు ఉచిత కరెంటు వాడే సదుపాయం కల్పించిందన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 200 యూనిట్లకు జీరో బిల్లు వచ్చే విధంగా ఏర్పాటు చేసిందన్నారు. దీనివల్ల 250 యూనిట్ల వరకు ఉచితంగా వచ్చే బిల్లులో 50 యూనిట్ల బిల్లు నాయి బ్రాహ్మణులకు, రజకులకు అదనంగా భారం పడుతుందన్నారు. దీనిని ప్రభుత్వం గమనించి గత ప్రభుత్వం లాగా 250 యూనిట్లకు జీరో బిల్లు ఇచ్చే విధంగా చేసి తమకు న్యాయం చేయాలని జిల్లా రజక వృత్తి కులదారుల సంఘం అధ్యక్షులు శాలిస్వర్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు

- పట్టించుకోని సంబంధిత అధికారులు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రం నుంచి వంగూరు వరకు డబుల్ రోడ్డు పనులు పూర్తయినా.. ఉప్పునుంతల, కాంసానిపల్లిలో మాత్రం అసంపూర్తిగా రోడ్డు పనులున్నాయి. కొద్దిపాటి దూరంలో కాంసానిపల్లి, ఉప్పునుంతలలో రోడ్డు విస్తరణ పనులు నేటికీ మొదలు పెట్టలేదు. హైద్రాబాద్ నుండి శ్రీశైలం వెళ్లే వారు, అచ్చంపేట నుండి హైద్రాబాద్‌కు వెళ్లే వారు ఎక్కువ శాతం ఈ రోడ్డు మార్గం గుండానే వెళ్తున్నారు. దూర, వ్యయభారం తగ్గడంతో పాటు సీఎం సొంత ఊరు నుండి వెళ్తున్నామన్న ధీమాతో ఈ రోడ్డు గుండా వెళ్దామంటే ఉప్పునుంతల పోచమ్మ గుడి ప్రాంతంలో, కాంసానిపల్లిలోని అంబేడ్కర్ చౌరస్తా నుండి గ్రామ పంచాయతీ వరకు ఇరుకైన రోడ్డు ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుంది. ఇరుకైన రోడ్డుపైనే రాళ్లు, ఇతర వస్తువులు ఉంచి కనీసం ఒక్కకారు, చిన్న వాహనం కూడా వెళ్లడానికి స్థలం లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ప్రయాణీకులు వెళ్లాల్సి వస్తోంది. దూర, వ్యయ భారం తగ్గుతుందని ఈ మార్గం గుండా వెళ్దామంటే అన్ని ఆటంకాలే కల్గుతున్నాయి. అత్యవసర సమయంలో హైద్రాబాద్, కల్వకుర్తికి తక్కువ దూరం ఉందని ఈ మార్గం గుండా వెళ్దామనుకున్న వారికి నరకమే కన్పిస్తుంది. ఈ మార్గం గుండా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వ్యాపారులు, దూర భారం తగ్గుతుందని నిత్యం వందలాది ప్రైవేటు వాహనాలు, ఆర్టీసీ బస్సులు, లారీలు, డీసీఎంలు, ఇతర వాహనాలు వెళ్తున్నాయి. ఉప్పునుంతల పోచమ్మ గుడి నుండి ప్రాంతంతో పాటు, కాంసానిపల్లి గ్రామం మధ్య నుండి రోడ్డు మార్గం ఉండటంతో తీవ్ర అంతరాయం కల్గుతోందని వాహనదారులంటున్నారు. అలాగే రోడ్డుపైనే ప్రయివేటు వాహనాలు నిలిపి ఉంచడం కూడా అంతరాయం కల్గుతోంది. ప్రమాదాలు కూడా అధికంగానే జరుగుతున్నాయి. ఆ గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు ఉన్నా.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. సమస్య గూర్చి వారికి తెలిసినా పెడ చెవిన పెడుతున్నారు. వారికి వివిధ మాధ్యమాల ద్వారా సమస్యను కళ్లకు కట్టినట్లు పంపించినా.. అది మాకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు ఈ మార్గంపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

జీవో నెంబర్ 10 రద్దు చేయాలి

- అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చంద్రకళ
- అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- రెండో రోజుకు చేరిన రిలే దీక్షలు



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రెండో రోజుకు చేరుకున్నాయి. జీవో నెంబర్ 10 రద్దు చేయాలని పెన్షన్ రూ.5వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1975 ఏర్పడిన అంగన్వాడీ వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ప్రజల కోసం సమాజం కోసం అనేక రకాలుగా కష్టపడి సేవలందిస్తే కేవలం లక్ష రూపాయలు, యాభై వేలు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం అంగన్వాడీ టీచర్లను, ఆయాలను అవమానించడమేనన్నారు. 65ఏండ్లు దాటితే స్వచ్ఛందంగా ఇంటికి పొమ్మని ప్రభుత్వం చెప్పడం ప్రభుత్వాన్ని సరైన చర్య కాదన్నారు. అక్టోబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు 24 రోజులు సమ్మె నిర్వహిస్తే అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని మాట ఇచ్చిన తర్వాత ఆ మాటలు నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లను, ఆయాలను మోసం చేస్తుందన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజా ప్రభుత్వం ఏర్పడితే అంగన్వాడీ టీచర్ల, ఆయాలకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్దాక్షిణ్యంగా మోసం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఒక్కసారి ప్రజాప్రతినిధిగా గెలిస్తే జీవితకాలం పెన్షన్ తీసుకునే రాజకీయ నాయకులు 65ఏండ్లు ప్రజల కోసం పనిచేస్తే ఎలాంటి ప్రయోజనం లేకుండా ఇంటికి పొమ్మనడం ప్రభుత్వానికి సరైన చర్య కాదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ, సువర్చల, ఆండాలమ్మ పద్మమ్మ, కృష్ణమ్మ, వెంకటమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు అన్యాయం చేస్తే సహించేది లేదు : సీఐటీయూ



నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఆశా వర్కర్లకు అన్యాయం చేస్తే సహించేది లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి. ఈశ్వర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం జరిగే దేశవ్యాప్త డిమాండ్స్ డేలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొనేందుకు మంగళవారం పల్లె డాక్టర్ బాలకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో వైద్య రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నించిందనీ వైద్య రంగానికి బడ్జెట్ పెంచకుండా రాష్ట్రాలకు సరిపడా నిధులు విడుదల చేయకుండా అనేక ఇబ్బందులు పెట్టారన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీముల్లో గిరిజన ప్రాంతంలో 33ఏండ్ల నుంచి మైదాన ప్రాంతంలో 19ఏండ్ల నుంచి ఆశలు పనిచేస్తున్నారు. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలు కరోనా సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తే డబ్ల్యూహెచ్‌ఓ మన దేశంలోనే ఆశలకు గ్లోబల్ లీడర్స్ అని అవార్డు ఇచ్చింది. ఇంత నైపుణ్యం ఉన్న ఆశాలకు కొత్తగా పరీక్ష పెట్టి ఆశాల పరిజ్ఞానాన్ని నిరూపించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. ఈ విధంగా ఆశలకు అనేక నష్టాలను తెచ్చిపెడుతుందని పనికి తగ్గ పారితోషకాల పేరుతో ఆశ వర్కర్లతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. స్కీమ్ వర్కర్లలో భాగమైన ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివలీల, మమత, వరలక్ష్మి, భీమమ్మ, సునీత, పద్మ, చేయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కిడ్స్ అథ్లెటిక్స్‌లో మూడు వెండి పథకాలు



నవతెలంగాణ-కందనూలు

రంగారెడ్డి జిల్లాలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రధాన స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి కిడ్స్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి మూడు వెండి పథకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతనెల 30న కల్వకుర్తి సమీపానగల సీబీఎం కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రమావత్ శివరామ కృష్ణ 10 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో లాంగ్ జంప్ ఈవెంట్‌లో, 100 మీటర్ల పరుగు పందెంలో రెండిటిలోనూ ద్వితీయ స్థానం సాధించడం, మాధవి 12 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో లాంగ్ జంపులో ద్వితీయ స్థానం సాధించిందని వారు హర్ష వ్యక్తం చేశారు. అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా నుంచి రమావత్ శివరామకృష్ణ ఉత్తమ ప్రదర్శన చేసి పతకం సాధించడం పట్ల వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, ప్రత్యేక కోచ్ సుబ్బా రావు, కోశాధికారి విజయ్ కుమార్, సంయుక్త కార్య దర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివకుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సై ఆత్మహత్యను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

అశ్వరావుపేటలో దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని, ఆవిధంగానే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి డిమాండ్ చేశారు. బలహీన వర్గాలలోని పేదరికంలో పుట్టి, పట్టుదలతో ఉన్నత చదువులు చదివి, గౌరవప్రదమైన ఉద్యోగం పొంది సమాజానికి మంచి సర్వీస్‌ను అందించాలనే సదాశయంతో ఉన్న శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబానికి తీర్చలేని నష్టం జరిగిపోవడం బాధాకరమన్నారు. అందుకే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. 25రోజుల కిందటనే తాను ఎదుర్కొంటున్న వివక్ష వేధింపులపై ఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి కుల వివక్ష వేధింపుల గురించి వారికి తెలిపినప్పటికీ, పోలీసు ఉన్నతాధి కారులు సరైన సమయంలో స్పందించకపోవడంతో అవమానాలను భరించలేకనే ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. సీఐ జితేందర్ రెడ్డి, కొందరు కానిస్టే బుళ్లు కులగజ్జితో ఎస్సై శ్రీనివాసును అవమానపరిచి వేధించడం వలననే మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. పోలీస్ శాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాజానికి చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీస్ శాఖలోనే ఈ వివక్ష కొనసాగితే, గ్రామ సీమల్లో బ్రతికే సాధారణ దళిత ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకి దళితుల పైన దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందారు.



కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నవతెలంగాణ-కందనూలు

కబ్జా గురైన నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కాపాడాలని, తొలగించిన అలుగు నిర్మాణం చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజినపల్లి మండలం నందివడ్డేమాన్‌గ్రామం ఆవులోని కుంట శికం భూమి సర్వే నెంబర్ 381లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమంగా వేముల శ్రీనివాసులు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకొని అలుగును తొలగించి భూమిని కబ్జా ఫినిషింగ్ ఏర్పాటు చేసుకొని కుంటలో నీళు నిలవకుండా మూగజీవాలకు నీళ్లు లేకుండా ప్రజల అవసరాలకు ఉపయోగం లేకుండా సొంత అవసరాలకు వాడుకుంటు. అలుగును తొలగించడం రియల్ ఎస్టేట్ వ్యాపారి తన సొంతం అవసరాలకు వాడుకో వడం ఏంతవరకు సమంజసమని ఆయనల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై దాదాపు నెల రోజుల నుండి గ్రామ దళితులు ఈ భూమిపై కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వో, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవాడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, గ్రామస్తులు డొక్కా శ్రీనివాసులు, వీరస్వామి, సుదర్శన్ కుమార్ పాల్గొన్నారు.

నాసిరకపు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలంలోని ఫర్టిలైజర్, రసాయన మందుల, ఎరువుల షాపుల యజమాను లు నాసిరకం విత్తనాలు గానీ, ఎరువులు గానీ, రసాయనిక మందులు గానీ అమ్మి తే ప్రభుత్వపరంగా చట్టమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ యజమానులను హెచ్చ రించారు. మంగళవారం మండల పరిధిలోని సాతాపూర్, పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ఫెర్టీలేజర్ దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రిజిస్టర్లను పరిశీలించారు. షాపు యజమానులు రైతులకు కొన్న ప్రతి వస్తువుకు బిల్లులు ఇవ్వాలని, సరైన ధరలకు అమ్మాలని, షాపులో వివరాలతో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటుచేసి ఎరుల ధరలను పొందుపరచాలన్నారు. ఆయన వెంట ఏడీఏ రవి, ఏఈఓలతు ముజీబ్, లతీఫ్ ఉన్నారు.

వీధి కుక్కల దాడిలో 3 గొర్రెలు మృతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి చెందిన శారద, పర్వతాలు యాదవ్ అనే వ్యక్తి తన ఇంటి ముందు గొర్రెలను కంచెలో ఉంచి ఉండగా వీధి కుక్కలు కంచెలోకి వెళ్లి మూడు గొర్రెలను చంపేశాయని, అలాగే మరో నాలుగు గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు పర్వతాలు తెలిపారు. చనిపోయిన గొర్రెల విలువ రూ. 45వేలు ఉంటుందని, ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని బాధితులు కోరారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన గతవారం రోజుల క్రితం రాజు యాదవ్ తన వ్యవసాయ పొలంలో కంచె వేసిన చుట్టూ వలతో మేకలను ఉంచగా వలలోకి చొరబడి వీధి కుక్కలు రెండు మేకలను చంపేశాయని, వీటి విలువ రూ.70వేలు ఉంటుందని బాధితులు రాజు తెలిపారు. ఎలాగైనా వీధి కుక్కల బెడదను నివారించాలని వారుకోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | జులై 10, 2024 | www.navatelangana.com

భర్త హత్య కేసులో ..

భార్యకు యావజ్జీవ కారాగార శిక్ష

- రూ. 20వేల జరిమాన



నవతెలంగాణ - నారాయణపేట

భర్త హత్య కేసులో భార్యకు యావజ్జీవ కారాగార శిక్ష , రూ. 20వేల జరిమాన విధిం చినట్లు నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన మరాఠి శ్రీని వాసులు (35) అనుమానా స్పదంగా తన ఇంట్లో మృతి చెందాడు. ఈయనకు 6 సం.పాప, 4సంవత్సరాల బాబు ఉన్నారు. అతని బంధువు అయినా తండ్రి వరుస మారటి పరమేశ్వర్ (50)అనే వ్యక్తి మరాఠి శ్రీనివాసులు ఒంటిపై ఎలాంటి గాయాలు లేనందున అతని భార్య మారటి సుజాత భర్త మరాఠి శ్రీనివాసులు (31) ఆమెకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నందున ఆమెపై అనుమానంతో 7- 12- 2022 మరికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదుపై అప్పటి ఎస్ఐ అశోక్ బాబు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా నాటి సీఐ శ్రీకాంత్ రెడ్డి చార్జిషీట్ నమోదు చేశారు. నాటి సీఐ రామ్ లాల్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించగా సుజాతకు ఇతరులతో అక్రమ సంబంధం ఉన్నందున తనకు అడ్డుగా ఉన్న భర్త మద్యం మత్తులో ఉన్నప్పుడు రాత్రి పడుకున్న తర్వాత భర్త మొకంపై దిండు పెట్టీ చంపిందని ఒప్పుకొన్నారు. ప్రస్తుత సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ మురళీ ఆదేశాల మేరకు.. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ శంకరయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ బాలఈరప్ప, శ్రీధర్, హనుమంతు సాక్షులను కోర్టులో వరుస క్రమంలో హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప వాదనలు వినిపించారు. మంగళవారం 9 -7 - 2024న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నేరస్తురాలైన మారటి సుజాత పై నేరం నిరూపణ అయినందున నేరస్థురాలుకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.20 వేల రూ. జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు నారాయణపేట డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడటంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్పను డీఎస్పీ అభినందించారు. త్వరలో రివార్డ్ అందించనున్నట్లు తెలిపారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

- గ్రామ ప్రత్యేకాధికారి కొండన్న





నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రత్యేక అధికారి కొండన్న అన్నారు. మంగళవారం మండలంలోని పగిడిమరి గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారి కొండన్న ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో ఆదాయ, వ్యయాలు, గ్రామ పారిశుద్ధ్యం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలపై చర్చించారు. ప్రతి ఒక్కరూ తమతమ ఇంటి ట్యాక్సీని సకాలంలో గ్రామపంచాయతీకి చెల్లించాలని చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టి న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పగిడి మారి గ్రామానికి 2800 మొక్కలు లక్ష్యంగా నిర్ణయించిందని, గ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు, మహిళలు, గ్రామ అధికారులు అందరూ కలిసికట్టుగా లక్ష్యంగా నిర్దేశించిన మొక్కలను నాటి కాలుష్య రహిత వాతావరణానికి సహకరించాలని గ్రామస్తులకు సూచించారు. తమ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని , ఈ వర్షాకాలంలో సీజన్ వ్యాధులకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండాలని అవగాహన కల్పించారు . అదేవిధంగా బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆసిఫా, అంగన్వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు, సీనియర్ మేట్ ఇస్మాయిల్, మాజీ ప్రజా ప్రతినిధులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి ..

నాటిన ప్రతి మొక్కను తమ బాధ్యతగా భావించి సంరక్షించాలని పగిడిమారి గ్రామ ప్రత్యేక అధికారి కొండయ్య సూచించారు. మంగళవారం మండలంలోని పగిడిమర్రి గ్రామంలో గ్రామ ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను విడివిడిగా నాటి వాటిని తమ బాధ్యతగా భావించి సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఓబ్లాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్లిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథ్ , ఉపాధ్యాయురాలు అరుంధతికి గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో మంగళవారం పూలమాల, శాలవాలతో ఘనంగా సన్మానించారు . బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనలు చేసిన విధానాన్ని గ్రామస్తులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సురేష్ కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతల , మాజీ సర్పంచ్ శంకరమ్మ, గ్రామస్తులు సత్యనారాయణ రెడ్డి , లక్ష్మారెడ్డి , భాస్కర్ రెడ్డి , కుర్వ ఎల్లప్ప , పాఠశాల పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కావాలి లక్ష్మి , పాఠశాల మాజీ చైర్మన్ గోవింద్లతో పాటు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొలువుదీరిన పీర్లు

మఖ్తల్ : మఖ్తల్ పట్టణంలోని పాత ప్రభుత్వ కళాశాల వద్ద ఉన్న మసీదు దగ్గర మొహర్రం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హస్సన్ హుస్సేన్ ప్రాణ త్యాగం స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా పీర్ల ప్రతిష్టపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నెల 18వ తేదీ గురువారం తెల్లవారుజామున భక్తుల ఆధ్వర్యంలో అగ్ని గుండం నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని సయ్యద్ హనీఫ్, సుభాష్ జీ, సయ్యద్ ఇస్మాయిల్, అశోక్, జగదీష్ తదితరులు కోరారు



చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధికారి పీపీ. సురేష్



నవతెలంగాణ - ధన్వాడ

చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధికారి పీపీ. సురేష్ అన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మండలంలోని పాత పల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నారా య ణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధికారి తమాట్లా డుతూ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రాథ మిక హక్కులపై మాట్లాడారు. అడ్వకేట్ కాశేశ్వర్, మూఢన మ్మకాల ని ర్మూల సంస్థ నాయకురాలు హాజమ్మ మాట్లాడుతూ మూఢన మ్మకాలు, బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జి కృష్ణయ్య, నరసింహులు , అందరి ఎల్లప్ప, రాములు గౌడ్ , గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు , యువకులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

- తె.వ్య.కా. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్

నవతెలంగాణ - నారాయణపేట

అంగన్వాడీ ఉద్యోగులకు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని తె.వ్య.కా. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రం లోని మున్సిపల్ పార్కు వద్ద చేపట్టిన అంగన్వాడీల రిలే దీక్షలు మంగళవారం నాటికి నాలుగోరోజుకు చేరాయి. ఈ రిలే దీక్షలను తె.వ్య.కా. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ ముఖ్యవక్తగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న అంగన్వాడీలను గౌరవం ఇవ్వకుండా బల వంతంగా ఇంటికి పంపడం అన్యాయమన్నారు. ఎన్నో నిర్బంధాలతో నిరంకుశంగా వ్యవహరించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి ఎన్నో ఆశలతో గెలిపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు కన్నీళ్ళతో ఇంటికి వెళ్లడం శోచనీయమన్నారు. గతనాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో రిలే దీక్షలు ప్రారంభించిన ప్రభుత్వం స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామా రెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌లు మాట్లాడారు. ఎలాంటి రాత పూర్వక ఆదేశాలు ఇవ్వకుండా విధులకు రావొద్దని అధికారులు ఎలా చెప్తారని అన్నారు. రిటైర్మెంట్ అవుతున్న గోవిందమ్మ, బాలమ్మ, తిప్పమ్మ, పద్మమ్మ, పెంటమ్మ, మౌలానా బీ, తిమ్మమ్మ, లక్ష్మమ్మ, నర్సిం గమ్మ తదితరులకు తెలంగాణ వ్యవసాయాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప, అంగన్వాడీ యూనియన్ మాగనూరు మండల నాయకులు ప్రసన్న, కృష్ణవేణి ,శివ కుమారి, మమత, సునీత ,లలిత ,సుశీలలు రిలే దీక్షలో కూర్చున్నారు.



రోడ్డుపైనే మురుగు గుంత

- పట్టించుకోని అధికారులు - ఇబ్బందుల్లో పాదచారులు, విద్యార్థులు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్న పొర్ల , పెద్ద పొర్ల గ్రామాల మధ్య పెద్దపొర్ల గ్రామ సమీపంలో రోడ్డుపై చిన్నపొర్ల గ్రామ చెరువు అలుగు పారుతోంది. దీంతో దిగువన గుంతగా ఏర్పడింది. వర్షాకాలం వచ్చేస్తే చాలు వర్షపు నీరు కాల్వల మురికి నీరు రోడ్డుపై చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ విషయాన్ని అధికారులు పాలకులకు కనిపించినప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదు. దీంతో వర్షాకాలం వచ్చిందంటే చాలు వర్షం కురిసినప్పుడు ఈ ప్రాంతంలో నీరు నిల్వ ఉంటుంది. దీంతో ఆ రెండు గ్రామాల పాదచారులు ,వాహనదారులు , విద్యార్థులు , నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. దీనికి తోడు గ్రామంలోని మురికినీరు కూడా ఆగిన నిల్వ నీటిలో చేరుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మురుగు నీటిని దాటు కుంటూ వస్తుండటంతో పలు సందర్భాలలో వాహనదారులు పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు లేకపోలేదని, అలాగే ఈ మురుగుతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం లేకపోలేదని ప్రజలు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వర్షాకాలం వస్తే చాలు నాలుగు నెలలు వర్షపు నీరు కలిసిన మురికి నీటితో నిత్యం దాటుకుంటూ వచ్చే పరిస్థితి ఎదురవుతుండటంతో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గతంలో అనేకసార్లు సంబంధిత అధి కారులు, పాలకుల దృష్టికి తీసుకు వెళ్లిన సమస్య పరిష్కరిస్తామని చెప్పడమే తప్ప సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తారని ఇరు గ్రామాల ప్రజలు, విద్యార్థులు , వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం సమావేశానికి..

బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న సమావేశానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహబూబ్ నగర్‌కు మంగళవారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి , ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , ఎల్కోటి నారాయణరెడ్డి , ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి, జగదీష్ గౌడ్ , దుర్గం శ్రీనివాస్, కథలప్ప, సమృద్ధి , గోవిందప్పలతో పాటు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందని, వాటిని వెంటనే అమలు చేయాలని మంగళవారం మండల కిసాన్ యువమోర్చా అధ్యక్షులు సుధాకర్ రావు ఆధ్వర్యంలో రైతుల పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఎండీ యూసుఫ్ అలీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పధిర భీమేష్, ప్రధాన కార్యదర్శి బెల్లే తిరుమల్, శ్రీనివాసరావు, మార్కండేయ,బాలకృష్ణ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో ఘనంగా బోనాల పండుగ

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో మాదాసి కురువ సోదరుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆనవాయితీగా వస్తున్న అమావాస్య పోయిన వారంలోపు కురువ కులస్తులకు గొర్రెల దగ్గర వర్షం వస్తే ఇబ్బంది కలుగుతుందని బోనాల ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దత్త నగర్ కాలనీ నుంచి బయలుదేరి అశోక్ నగర్, గజ్జలమ్మ గడ్డ ప్రాంతం నుంచి కురువ గేరి మీదుగా అంబలి కుండలతో బయలుదేరి అమ్మవారికి అంబలిని నైవేద్యంగా సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. బోనపు కుండలను వేపా తోరణాలతో ఆలయ ఆవరణలో అలంకరించారు. అదేవిధంగా సాయంత్రం పొట్టేళ్లను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మల్లికార్జున కురువ యువజన సంఘం ఆధ్వర్యంలో పోతురాజు , వేషధారణలతో ఆడుతూ పాడుతూ అమ్మ వారి దగ్గరకు చేరుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మాదాసి కురువ రాష్ట్ర కార్యదర్శి జి రాఘవేందర్, మాజీ సర్పంచ్ కె గోవర్ధన్, జే మల్లయ్య, బొంబాయి హనుమంతు, గౌడ్ పెద్ద లక్ష్మయ్య, కె నాగరాజు, జోగు చంద్రప్ప, లంబాడి తిరుపతయ్య, లంబాడి రాములు, గౌడప్ప వాళ్ళ రాములు, అశోక్ కుమార్, కప్పె శ్రీనివాసులు, కప్పే మల్లేష్, మహేష్, మాదాసి కురువ రాచాల భీమరాజు, బసేపల్లి మల్లేష్, సుదర్శన్, కృష్ణ చైతన్యకుసూరు రవికుమార్, పుచ్చేళ్ళ వెంకటేష్, లంబడి శీను, దండు నర్సప్ప, దండు ఎల్లప్ప, మండల కేంద్రంలోని అఖిలపక్ష నాయకులు, ప్రజా ప్రతినిధులు, ,మహిళలు , అమ్మవారికి నైవేద్య సమర్పించి ముక్కులు సమర్పించారు.శ్రీ మల్లికార్జున కురువ యువజన సంఘం సభ్యులు, రైతు సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణం లోనీ జిల్లా పరిషత్ గాంధీ హై స్కూల్ కు బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులకు జీహెచ్ ఎం బంగారు శోభారాణి ఆధ్వర్యంలో తమ జిల్లా పరిషత్ గాంధీ హై స్కూల్ కు వచ్చిన సీనియర్ ఉపాధ్యాయులు అల్వాల అర్జున్ గౌడ్, ఎస్ జి టీ నుంచి స్కూల్ అస్టెంట్ గా ప్రమోషన్ పొంది వచ్చిన ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం బంగారు శోభారాణితో పాటు సీనియర్ ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, బాలయ్య, గాల్ రెడ్డి, శ్రీనివాసరావు,రంగినేని కృష్ణ, పాఠశాల సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్

ఇంటర్మీడియట్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం లక్ష్మణాచారి భవన్ లో జిల్లా సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతులు లేకపోయినా అడ్మిషన్లు కొనసాగిస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయన్నారు. కొన్ని కళాశాలలో అడ్మిషన్లు జరగకపోయినా బోర్డు పెట్టుకొని ఉండడం బాధాకరమన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల మోతలు మోగిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు తప్పా గుర్తింపు లేని కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ అధికారులు గానీ ద్వంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను సంతలో సరుకుగా మార్చేసి ఆయా సంస్థలకు మార్కెట్ కేంద్రాలుగా చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తునా.. కలెక్టర్ ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గాని కార్పొరేట్ విద్యాసంస్థల కళాశాలలపై చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం



ఏమిటని ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు, బుక్స్ కు సపరేటు, యూనిఫార్మర్స్ కు సపరేటు ఫీజులు వసూలు చేస్తూ దందాకు పురికొల్పుతున్నారు. ఈ జిల్లాలో పుట్టగొడుగుల్ల కొత్త సంస్థలు పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులకు విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మించాలని, సకాలంలో పాఠ్యపుస్తకాలు అందజేయాలని కోరారు. కొన్ని కళాశాలలో శిథిలావస్థకు చేరుకున్నాయని , వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాగర్కర్నూల్ జిల్లా సమితి కోరనైనది. నిర్లక్ష్యం చేస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, నాయకులు ప్రకాష్, భూషణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

లంపి వ్యాధి నిర్మూలనకు టీకాలు

- అధికారి డాక్టర్ నాగరాజ్ యాదవ్

నవతెలంగాణ - తెలకపల్లి

మండలంలో ఆవు జాతి పశువుల్లో లంపి స్కిన్ వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతున్నట్లు మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజ్ యాదవ్ మంగళవారం తెలిపారు. మండలంలోని తెలకపల్లి, కమ్మరెడ్డి పల్లి, బొప్పెల్లి, వట్టిపల్లి తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమం ఆవు జాతి పశువుల్లో లంపి స్కిన్ డిసీస్ ని అరికట్టడానికి 249 ఆవు జాతి పశువులకు టీకా వ్యాక్సినేషన్ వేసినట్లు తెలిపారు. ఈ వ్యాధితో పశువులలో చర్మానికి గడ్డలు గడ్డలుగా తయారై తీవ్రమైన జ్వరంతో బాధపడతాయని , వాటి నిర్మూలనకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు సిబ్బంది పశువుల యజమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
బుధవారం | జులై 10, 2024 | www.navatelangana.com

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ నాయకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవాలని, అందుకు సహకరిస్తున్న ఉన్నతాధికారులని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లాలో సీపీఐ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అర్గనై జింగ్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకపోయినా పుస్తకాలు తయారు చేసి విద్యార్థుల నుంచి కోట్ల రూపాయలను దండుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుటకు సరైన సదుపాయాలు లేక ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకొవాలంటే విద్యార్థుల నుంచి అధిక ఫీజు డొనేషన్లు , పాఠ్య పుస్తకాల కొనుగోళ్లు ఒక వ్యాపా రంగా మారాయని, దీనికి అడ్డుకట్ట వేయక పోతే ఇదొక మాఫీయలగా సర్వనా శనం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు పరిశీలించకపోవడం, చర్యలు తీసుకోక పోవడంతో అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు . అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారని, సొంతంగా పుస్త కాలు తయారు చేసి విక్రయించే ప్రైవేట్ , కార్పొరేట పాఠశాలలను నియంత్రించడంలో ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారవరం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేసి పెద్ద ఎత్తున అందోనలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరేష్, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలి

- మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి



నవతెలంగాణ - ఉండవల్లి

ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి సూచించారు. మంగళవారం పారిశుద్ధ్య కార్మికులతో పాఠశాల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి శ్రీ కారం చుట్టారు. మానవపాడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆవర ణలో చెత్త కాగితాలు , ప్లాస్టిక్ డబ్బాలు, కలుపు మొక్కలను తొలగించేందుకు మండల అభివృద్ధి అధికారి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పిల్లలు పరిశుభ్రంగా ఉండేందుకు ఆరోగ్యమే ప్రధానమనే లక్ష్యంతో పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం పెద్ద పూతలపాడు గ్రామంలోని గ్రామ సభ ఏర్పాటులో భాగంగా కోరం లేనందున సభను వా యిదా వేసినట్లు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి తెలిపారు. స్పెషల్ అధికారి రాఘవేంద్ర , పంచాయతీ కార్యదర్శులు, స్థానికులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం బుధవారం జరిగే ధర్నా కార్యక్రమాలలో అన్ని మండలాల్లో ఉన్న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయాలని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ కార్మికులతో, పాత బస్టాండ్ వద్ద ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్మికులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ కోరికలను వ్యక్త పరచుకునేందుకు గత కొంతకాలం నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని బుధవారం మండల కేంద్రాల వద్ద జరిగే ధర్నా లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మిక వర్గానికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలకు దూరం చేసి కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్న కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ ధర్నాలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. అత్యున్నత న్యాయస్థానమే సమానపనికి సమాన వేతనాన్ని చెల్లించాలని, గత కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి సూచించిన పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కార్మికవర్గం పోరాడి సాధిం చుకున్న హక్కులపై ఉక్కు పాదం మోపుతున్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా కార్మిక వర్గ సమస్యలపై కార్మిక సంఘాల నాయకులను పిలిపించి చర్చలు చేసే సాంప్రదాయాన్ని విడిచిపెట్టి కార్మికులకు సంబంధించిన చ ట్టాలు చేసేటప్పుడు సమగ్ర చర్చలు జరుపకుండా ఏక పక్షంగా చట్టసభలలో కార్మిక చట్టాలను ఆమోదింపు చేసుకొని అమలు పరుస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘటన , కోశాధికారి మహేష్ , ప్రైవేటు ఎలక్ట్రిషన్ కార్మికులు గోపి , తిమ్మప్ప, పరుశురాం, రఘు, జమ్మన్న , సుధాకర్ , సతీష్ , వీరేష్ , నాగమ్మ , సీతమ్మ , హరికృష్ణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలి

- తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్,కేటీదొడ్డి మండల కన్వీనర్ తిరుమలేష్



నవ తెలంగాణ - గట్టు

ప్రతి పల్లెకి బస్సు సౌకర్యం కల్పించాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్, కేటీదొడ్డి మండల కన్వీనర్ తిరుమలేష్‌లు కోరారు.మంగళవారం గద్వాల డీఎం మంజులకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో కొన్ని గ్రామాలకు ఇప్పటికీ పల్లెవెలుగు బస్సు సౌకర్యం లేకపోవడంతో మహిళలు ఉచిత బస్సు ప్రయాణానికి నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో మహిళలు చార్జీలు పెట్టుకొని ప్రైవేట్ వెహికల్స్ ఆశ్రయి స్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి పల్లె వెలుగు బస్సు నడిపించేవిధంగా చొరవ తీసుకోవాలని కోరారు. కేటిదొడ్డి మండలంలో ఉన్న కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు స్కూళ్లకు ,కాలేజీలకి వెళ్లడానికి తీ వ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని వాపోయారు. కొందరు ఆడపిల్లలకి తల్లిదండ్రులు ప్రతిరోజు చార్జీలు ఇచ్చి బడులకు పంపలేక చదు వుని మధ్యలోనే ఆపేస్తున్నారని పేర్కొన్నారు.బల్గేరా నుంచి హైదరాబాద్‌కు బస్సులు నడపాలని, అదేవిధంగా నైటాల్ట్ బస్ గద్వాల్ నుంచి గట్టు వరకు నడిచే బస్సును బల్గేరా వరకు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్నీ సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహిన్ మిల్ల పాఠశాలలో ఇంగ్లీష్ సోషల్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఎంబీ పాఠశాలలో ఉపాధ్యాయులను రిక్రూట్మెంట్ చేయక పోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిందని , గతంలో పదవ తరగతి వరకు ఉన్న పాఠశాల ప్రస్తుతం ఏడవ తరగతి వరకే కుదింపు చేశారని అన్నారు. ఎంబీ పాఠశాలకు తక్షణమే ఉపాధ్యా యులను నియమించి ప్రిన్స్ లాడ్జి ఎదురుగా ఉన్న ఎంబీ పాఠశాలకు సంబంధించిన స్థలంలో సొంత పాఠశాల భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎంబీ పాఠశాలను మరో రవీంద్ర పాఠశాలగా మార్చవద్దన్నారు. బుర్దపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు, సోషల్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని , మన బడి మన బస్తీ కార్యక్రమంలో భాగంగా ఉన్న సౌచాలయాలను కూల్చి వేయడంతో విద్యార్థినులు టాయిలెట్స్‌కు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో తరగతి గదుల సమస్య తీవ్రంగా ఉందని, మూడు తెలుగు , ఒక సోషల్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ 70 మంది విద్యార్థులకు కూర్చోవలసిన చోట 120 మంది విద్యార్థులు కూర్చుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాక్టీసింగ్ హై స్కూల్ పాఠశాలలో సౌచాలయాలను కూల్చి వేయడంతో విద్యార్థులందరూ టాయిలెట్స్‌కు బయటికి వెళ్తున్నారని, దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాపోయారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు అదనపు గదులను నిర్మించాలని డిమాండ్ చేశారు. బాలుర ఉన్నత పాఠశాలలోని టాయిలెట్స్ కూల్చివేయడంతో విద్యార్థులు బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.రెండు జతల యూనిఫార్మ్ పాఠశాలలో ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికీ కేవలం ఒకే జత మాత్రమే అందించారన్నారు. ఏ ప్రభుత్వ పాఠశాలకు సొంత క్రీడా మైదానం లేదని, ప్రతి పాఠశాలకు సొంత క్రీడామైదానం నిర్మించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం నాణ్యవంతంగా లేకపోవడంతో భోజనం నాణ్యవంతంగా ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని, తక్షణమే విద్యాధికారులు పాఠశాలలను సందర్శించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇవ్వవలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి నిర్మాణాలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ అంజి, శైలేష్ కుమార్, అనిల్ , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





నాణ్యమైన భోజనం అందించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - ఉండవల్లి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న, ఉదయం భోజనాన్ని పాత పద్ధతి ప్రకారమే నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండలపరిధిలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉదయం 7గంటల లోపు పెట్టడంతో మధ్యాహ్నానికి ఆకలి అవుతుందని, సాయంత్రం ఏడు గంటల లోపు భోజనాన్ని అందిస్తుండడంతో రాత్రి సమయంలో ఆకలి వేస్తుందని, దీన్ని గమనించి ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థు లకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు తనిఖీలు చేయాలని విద్యా బోధనలు విద్యార్థులకు అందవలసిన కాస్మోటిక్ ఛార్జీలు , దుస్తులు , పుస్తకాలు , పెట్టెలు తదితర వంటివి వెంటనే అందించాలని సూచించారు. పిల్లలకు సరైన వసతులు సౌకర్యాలు కల్పించి మరుగుదొడ్లు, మూత్రశాలలు, నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు. పిల్లల సంఖ్య ఎక్కువైనందున తరగతి గదులు డైనింగ్ హాల్ తగినన్ని మంచాలు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మధ్యాహ్నం విద్యార్థులతో కూర్చొని భోజనం చేశారు. భోజనాలు రుచికరంగా ఉండడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అందుబాటు లేకపోవడంతో ఉన్నతాధికారులు ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె రెగ్యులర్ గా ఉండేటట్లు గద్వాల్ నుంచి కాలేజీకి రావడంలో సమయం వృధాగా పోతుందని , దీనిపై ప్రభుత్వం జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ స్థానికంగా ఉండేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మాలిక్ భాష , సింగర్ రెడ్డి , మదిలేటి , ఏదన్నా పాల్గొన్నారు.

చైర్మన్‌గా తేజావత్ బెల్లయ్య నాయక్



మల్దకల్ : మండలంలోని మద్దెల బండ తండాకు చెందిన డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్స్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించడం పట్ల మల్దకల్ మండల తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ ముడావత్ శివ నాయక్ మాట్లాడుతూ గిరిజన ముద్దుబిడ్డకు ఆదివాసీ (గిరిజన) జోగు లాంబ గద్వాల జిల్లా ప్రజల తరుపున ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ గత మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో "మా తండాలో మారాజ్యం", "మేము ఎంత మందిమో, మాకు అంత వాటా" కావాలని అను నినాదాలతో అలుపెరుగని ఉద్యమాలు చేస్తూ తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక రిజర్వుడు గ్రామ పంచాయతీలను సాధించారని అన్నారు. బుధవారం హైదారాబాద్ పట్టణంలోని 'దామోదర్ సంజీవయ్య భవన్ మాసబ్ ట్యాంక్ వద్ద ఉదయం 11 : 00 గంటలకు , "తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్" గా నియమితులైన తేజావత్ బెల్లయ్య నాయక్‌కు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజన సోదరులు, ఎల్‌హెచ్ పీఎస్ నాయ కులు, విద్యార్థి సంఘం నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వెంకటేష్ నాయక్, కో. ఆర్డినేటర్ రాము నాయక్, కేటీదొడ్డి మండల నాయకులు విరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు ఆర్థికసాయం

నవతెలంగాణ - ధరూర్

గద్వాల పట్టణంలోని సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ధరూర్ మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థులకు రూ.42. 555ల ఆర్థికసాయం అందజేశారు. నర్సింహులు గత కొన్ని సంవత్సరాల కాలం నుంచి హైదరాబాద్ తదితర పట్టణాలలో వలస కార్మికులుగా జీవిస్తున్న సమయంలో వారి పిల్లల ఉన్నతమైన చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో వారి కుమారులు కుమార్తె చదువులకి పవన్,శ్రీధర్,హైమావతి విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు ఇబ్బందుల్లో ఉండడంతో వారి చదువును మధ్యలోనే ఆపేసే పరిస్థితిలో ఉన్న సమయాన్ని పై చదువులు చదువు కోవడానికి ఆర్థిక సమస్యలు ఉండటాన్ని న్యూస్ రిపోర్టర్ బిజ్వారం తిరుమలేష్ ద్వారా సమాచారం తెలుసుకున్న గద్వాల సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులు నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం రూ. 42,055లను నగదు రూపంలో ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులతో మాట్లాడుతూ తమ ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని వెంటనే స్పందించిన సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులకు జీవితాంతం రుణ పడి ఉంటామని అన్నారు. అదేవిధంగా ఉన్నత చదువులు చదువుకొని,ఉన్నతమైన ఉద్యోగాన్ని సంపాధిస్తామని అన్నారు. భవిష్యత్తులో కూడా సోషల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సంస్థకు తోడుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపా ధ్యాయురాలు పరుమాల రేవతి, ఉపాధ్యాయురాలు నీలవతి బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న సందర్భంగా ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడు ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ, ఎంతో మంచి విషయాలను తెలిపి,పాఠశాలకురాని పక్షంలో కుడా మా తల్లిదండ్రులకు, మాకు అవగాహన కల్పించి, విద్యాబుద్ధులు నేర్పిన వారి సేవలు అందించారని విద్యార్థులన్నారు. ఉపాధ్యాయులు జ్యోష్ణ,ప్రతాప్ రెడ్డి, కిషోర్ చంద్ర, దేవేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరోజమ్మ,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీపీకి ఘన సన్మానం

మల్దకల్ : మండలంలోని బిజ్వారం గ్రామంలో వై.రాజారెడ్డి యూత్ ఆధ్వర్యంలో మల్దకల్ మాజీ ఎంపీపీ వైరాజారెడ్డి పదవీ బాధ్యతలు పూర్తయిన సందర్భంగా యూత్ సభ్యులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వై.రాజారెడ్డి యూత్ నాయకులు మాట్లాడుతూ మల్దకల్ ఎంపీపీగా వై.రాజా రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో అన్ని గ్రామాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని అన్నారు. విద్యా వైద్య పరంగా మల్దకల్ మండలాన్ని అభివృద్ధి పరిచేందుకు ఆయన కృషి చేశారని అన్నారు. అదేవిధంగా అర్ధరాత్రి ఆపద వచ్చిన ప్రజలకు అందు బాటులో ఉంటూ తన నిరంతరమైన సేవలు అందించారని అన్నారు. భవిష్యత్తులో కూడా రాజకీయరంగంలో ఉంటూ మరెన్నో గొప్ప గొప్ప పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంల నాయకులు పీ. వెంకటన్న, నాగేశ్వర్ రెడ్డి, పీ.దేవ సహాయం, బిజ్వారం వార్డ్ మెంబర్ ఆనంద్, పీ ఆశన్న, పీ.ప్రసాద్, పీ .చిన్నబాబు, పీ .యోహాను, పీ నరసింహ,పీ . రవి, పీ .నాగేష్, ఎస్ వెంకటన్న, పీ .దాస్, ఎస్. విజయ్, ఎస్. విష్ణు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

నవతెలంగాణ - గట్టు

సమైక్యాంధ్ర పాలకుల ఏలుబడిలో దశాబ్దాల పాటు దగాపడిన గద్వాల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో అడుగులు వేయించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, దాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. అనంతరం బల్గేర హనుమంతు నాయుడు, నాగర్ దొడ్డి వెంకట్రాములు, విష్ణు వర్ధన్ రెడ్డి,కిషోర్ ప్రకాష్ గౌడ్ తదితరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ల పెండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు, మిషన్ కాకతీయ ద్వారా చెరువులన్నింటికీ మళ్లీ జీవం పోసింది బీఆర్ఎస్ సర్కారే నన్నారు. ప్రజల కోరిక మేరకు గద్వాల కేంద్రంగా జోగులాంబ జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు అద్భుతమైన పరిపాలన భవనాలనతో పాటు మెడికల్, నర్సింగ్ కళాశాలలనూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతు బంధు, భీమా, కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్,గురుకులాలు తదితర 450కి పైగా సంక్షేమ పథకాలు, నిర్లక్ష్యానికి గురైన గద్వాల్ ప్రాంతానికి సంజీవనిలా పనిచేశాయన్నారు. ఏడు నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి తీరు మాత్రం కన్న తల్లికి తిండబెట్టలేనోడు, పినతల్లికి బంగారు గాజులు చేయిస్తానని ప్రగల్భాలు పలికినట్లుగా ఉందన్నారు. రైతు బంధు రాక, కరెంట్ కోతలు, విత్తనాలు, ఎరువుల కొరతతో పాలమూరు పల్లెలు విలవిలాడుతుంటే సీఎం మాత్రం ఫిరాయింపుల పనిలో బిజీగా గడుపుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా నడిగడ్డలో బీఆర్ఎస్ ఊరూరా జనపోరును ఉధృతం చేస్తుందన్నారు. పాలమూరు - రంగారెడ్డికి జాతీయ హోదా, నడిగడ్డలో పెండింగ్ పనుల పూర్తి, ప్రతి ఇంటి మహిళకూ నెలనెలా రూ.2500లు, పింఛన్లు 4వేలకు పెంపు తదితర అనేక కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల అమలుకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అన్యాయాలపై నిరుద్యోగులు, విద్యార్థులు పోరాటం మొదలుపెట్టారని, రైతులు, మహిళలు, బీసీ, దళిత,మైనారిటీలు కూడా ఆగ్రహంతో ఉన్నారని, వారూ తిరగబడటం ఖాయమని అన్నారు. నడిగడ్డలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెడ్పీ చైర్మన్ పీఠంతో పాటు అన్నింటినీ సునాయాసంగా కైవసం చేసుకుంటుందన్నారు. బాబు చేతిలో మెదడు, మోడీ చేతిలో మెడ, ఢిల్లీ గాంధీల జేబులో చేతులు పెట్టి విహరిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి రక్ష అని అన్నారు. ఒకరిద్దరు ప్రజా ప్రతినిధులు పార్టీ మారినా, బలమైన నేతలు, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని అన్నారు. గద్వాల్ నియోజకవర్గంలో నిజమైన ప్రజల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అయితే, బీజేపీ, కాంగ్రెస్‌లు ఎవరివో అందరికీ తెలిసిన సత్యమేనన్నారు. త్వరలో గద్వాల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభను నిర్వహించి, కేటీఆర్,హరీష్ రావులను ముఖ్య అతిధులుగా ఆహ్వానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బల్గెర హన్మంతునాయుడు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మాజీ జోగుళాంబ దేవాలయ చైర్మన్ రవి ప్రకాష్ గౌడ్, బొమ్మల రామకృష్ణ ముదిరాజ్, బొప్పల శ్రీనివాసులు, టీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు మోనేష్, మాల మల్లికార్జున్, వీరేష్, మంద మల్లి పాల్గొన్నారు.



విజేతలకు నగదు అందజేత

నవతెలంగాణ - ధరూరు

మండలంలో నర్సన్ దొడ్డి గ్రామంలో మంగళవారం గ్రామ దేవత ఊర దేవర సవరమ్మ అవ్వ నెల పూజ సందర్భంగా సందేపురాళ్లు ఎత్తే పోటీలలో గెలుపొందిన వారికీ నగదును అందజేశారు. మొదటి బహుమతి ప్రదాత మీర్జాపురం రామచంద్ర రెడ్డి సీడ్ ఆర్గానైజర్ రూ.10016లు , 110 కేజీలు ఎత్తిన కూడ్లూరు అంప్పయ్య కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతి ప్రదాత మీర్జాపురం శ్రీనివాస్ రెడ్డి సీడ్ ఆర్గానైజర్ రూ.6016లు 108 కేజీలు ఎత్తి ప్రతాప్ కైవసం చేసు కున్నారు. మూడవ బహుమతి ప్రదాత బీ. ధర్మారెడ్డి రూ.4016లు 105 కేజీలు ఎత్తిన నిజాం కైవసం చేసుకున్నారు. నాల్గవ బహుమతి ప్రదాత నారాయణ రెడ్డి రూ.2016లను 100 కేజీలు ఎత్తిన వానపల్లె దొడ్డి రవి కైవసం చేసుకున్నారు. సవరమ్మ అవ్వ జాతర జరుపుకోని నెల రోజులైన శుభసందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ కుర్వ లక్ష్మన్న ,జగదీష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, సుధాకర్, హన్మంతు, ప్రభాకర్,రమేష్ , చెవిటి సవరన్న, రవి,విజయ్,నాగరాజు, జయ్యన్న, వీరేష్ , బంటు రవి తదితరులు పాల్గొన్నారు.

